రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com





శుక్రవారం | 8-5-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 666 పేజీలు: 2 వెల : రూ.2



# పొగాకు ధరలు.. ఢమాల్!

* సిండికేట్ వ్యాపారుల మాయాజాలం
* వ్యాపారుల ఒక్కటై ధరలు తగ్గించేశారు
* పొగాకును కొనుగోలు చేయని వైనం
* దిగజారుతున్న ధరలు
* గరిష్ట ధర కిలో 250 కాగా కనిష్ట ధర కిలో 200 రూపాయలు
* ఒక్కో బ్యారన్ కు 5 లక్షల పైగా నష్టం
* గిట్టుబాటు ధర కల్పించాలని రైతుల వేడుకోలు
* పొగాకు రైతుల ఆందోళన
* మౌనం వహిస్తున్న అధికారులు, పాలకులు

**కందుకూరు, మే 7 (జాతీయ వార్త):** పొగాకు ధరలు పతనంతో రైతులు ఆందోళన పడుతున్నారు. ప్రభుత్వాలు పట్టించుకోవాలని పొగాకు రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వేలం కేంద్రాల్లో రికార్డు స్థాయిలో 50శాతంపొగాకు బేళ్ళు తిరస్కరణకు గురవడం రైతులను కలవరానికి గురిచేస్తుంది. గరిష్టంగా పొగాకు క్వింటాధర రూ. 25వేలు పలకడంతో కనిష్టంగా రూ 20వేలుధర పలకడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో పొగాకు వేలం కేంద్రాల్లో ఇవే ధరలుకొనసాగితే ఈ యేడాది పొగాకు రైతులకు భారీస్థాయిలో బ్యారనీకి రూ. 5లక్షల మేర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. బోర్డు ఆశించిన విధంగా రైతులు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేసినప్పటికీ గిట్టుబాటు ధర కల్పించడంలో బోర్డు అధికారులు విఫ లమయ్యారు. రైతులు గిట్టుబాటు ధర కల్పించాల్సిన పొగాకు బోర్డు అధికారులు ఈయేడాది వ్యాపారులకు లోబడే కొనుగోలు చేయడంతో రైతుల పరిస్థితి రోజు రోజుకూదిజారిపోతుంది. వేలం కేంద్రానికి వేలల్లో పొగాకు టేళ్ళు కొనుగోలుకు తీసుకొని వస్తే తిరస్కరణకు వేలల్లోపొగాకు బేళ్ళు ఇంటిదారి పడుతున్నాయి.

నాణ్యమైనపొగాకుకు గిట్టుబాటు ధర కల్పించలేని అధికారులు,వ్యాపారులు లోగ్రేడ్ పొగాకు పరిస్థితి ఏమిటని రైతులుదిగులు పడుతున్నారు. కొనుగోలు ప్రారంభానికి ముందు రైతన్నకు బోర్డులో గిట్టుబాటు ధర కల్పిస్తాం. అక్రమ పొగాకు కొనుగోలును ప్రోత్సహించద్దని రైతులకుబోర్డు అధికారులు హితబోధ చేసారు. ఆచరణలోగతయేడాది కంటే రికార్డు స్థాయిలో గిట్టుబాటు ధరలుప్రారంభంలోనే పతనం దిశగా అడుగులు పడుతున్నాయి. సన్న, చిన్నకారు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వాలు సహాయం చేయలేవని గుర్తించిన రైతాంగం మొండిగాలక్షలాది రూపాయలు అప్పులు చేసి పొగాకు సాగుకు సిద్ధమయ్యారు. ప్రకృతిని సైతం అధిగమించి వర్షాభావ ప్రభావంతో అతి కష్టం మీద రైతులు భగీరథ ప్రయత్నాలు చేసి పొగాకు సాగు చేసారు. కొనుగోలు సమయంలో బోర్డు అధికారులు మౌనం ఇస్తున్నారు దీంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు, భుత్వాల వైపు ఆశగా చూస్తున్నారు.




## సరాసరి ధర 250 ఇవ్వాలి..

వేలంలో పోటీతత్వం లేకపోవడం వల్ల వ్యాపారస్తులు సిండికేట్ అయి ధరలు అమాంతం తగ్గిస్తున్నారు రూ.250లతో వేలం ప్రారంభిస్తే సరాసరి ధర చివరికి వచ్చే సరికి క్వింటా రూ.20వేల కంటే దిగువకు వస్తుంది. దీన్ని వల్ల రైతులకు కనీసం పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితిఉండదు. ప్రభుత్వాలు మేల్కొని పొగాకురైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలి.

- కట్టా హనుమంతరావు, వలేటివారిపాలెం, రైతు



గురువారం వేలం కందుకూరు 1 లో 102 బెళ్ళు రాగా అందులో 55 బెళ్ళు కొనుగోలు జరగగా 47 బెళ్ళు వివిధ కారణాలతో తిరస్కరించారు. కందుకూరు 2 వేలం కేంద్రానికి 341 బెళ్ళు రాగా అందులో 238 బెల్లు వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 103 బేళ్ళు తిరస్కరించడం జరిగింది. ప్రస్తుతం రైతులు పరిస్థితి దిక్కుతోచనిస్థితిలో ఉంది. పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకల్పించి కొనుగోలు చేస్తే రైతుల కష్టాలు తీరుతాయి. ప్రభుత్వాలు స్పందించని పక్షంలో సన్న, చిన్నకారు రైతుల పరిస్థితి అయోమయంలో పడుతుంది.పొగాకు కొనుగోలు ఎక్కువ మొత్తంలో తిరస్కరణకు గురికావడం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

ప్రకాశం

# న్యాయవ్యవస్థ పట్ల విశ్వాసం పెంచాలి




## లింగసముద్రంలో గ్రామసభ

**లింగసముద్రం, మే7 (జాతీయవార్త):** గ్రామ రెవెన్యూ పరిధిలో "ఒక నేల – ఒక గ్రామం, నాలుగు సందర్శనలు" కార్యక్రమంలో భాగంగా గ్రామ సభను గురువారం లింగసముద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో రైతుల నుంచి అర్జీలు స్వీకరించి పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ ఎం. హనుమాయమ్మ తెలిపారు. కార్యక్రమంలో మొత్తం 20 అర్జీలు వచ్చాయని, అందులో 14 కరెక్షన్, 6 మ్యుటేషన్‌కు సంబంధించినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె. శ్రీనివాసరావు, మండల సర్వేయర్ రమేష్, ఆర్ఐ రమణయ్య, వీఆర్వో మౌనిక, గ్రామ సర్వేయర్ వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## వేసవిలో దొంగల పట్ల జాగ్రత్త



**లింగసముద్రం, మే7 (జాతీయ వార్త):** వేసవి కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై రాం బాబు అన్నారు. మండలంలోని ప్రజలు వేరే ఊరికి వెళ్ళేటప్పుడు పోలీసు వారికి తెలియజేయాలన్నారు. నగదు, బంగారాన్ని బ్యాంకులలో భద్రపరుచుకోవాలని కోరారు. అదే విధంగా బస్సులు, సొంత వాహనాలపై ప్రయాణించే మహిళలు బంగారం పై ప్రత్యేక దృష్టిపెట్టుకొని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## రహదారి విషయంలో ఎంపీడీవోకి ఫిర్యాదు



**లింగసముద్రం, మే7 (జాతీయవార్త):** మండలంలోని వెంగళాపురం గ్రామంలో ప్రధాన సీసీ రహదారిని కొంతమంది వ్యక్తులు పగులకొట్టారని గ్రామస్తులు ఆరోపించారు. ఎంపీడీవో కే శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని పాత రామాలయం గుడి వెనుక కొత్తగా పెద్ద గుడిని నిర్మించడానికి పనులను చేపట్టారు. ఆ దారి పొలాలకు వెళ్లే ట్రాక్టర్లు, ఎద్దుబండ్లు, పశువులు, ఇతర రాకపోకలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామస్తుల అనుమతి లేకుండానే నారిబోయిన నారాయణ, నారేబోయిన వీరనారాయణ, నారేబోయిన నరసింగరావు, వెలుగు వెంకటేశ్వర్లు రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈ విషయమై ప్రశ్నించగా వారు దురుసుగా ప్రవర్తించి, బెదిరింపులకు పాల్పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. పగులకొట్టిన సీసీ రహదారిని అధికారులు పరిశీలించి, అక్కడ నిర్మించదలిచిన గుడిని ప్రస్తుతం ఉన్న పాత గుడి పరిధిలోనే నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.


### * కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె మన్మధరావు * సింగరాయకొండ సివిల్ జడ్జి కోర్టు ప్రధమ వార్షికోత్సవ వేడుకలు



**సింగరాయకొండ, మే 7 (జాతీయ వార్త):** సింగరాయకొండ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బుధవారం రాత్రి ప్రధమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. మన్మధరావు సభను ఉద్దేశించి ప్రసంగించారు. న్యాయవ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని మరింతగా పెంచాల్సివుందన్నారు. కోర్టు తీర్పులలో భాషా ప్రావీణ్యతను తెలియజేస్తూ, తాను



తక్కువ సమయంలో ఎక్కువ కేసులను తీర్పు ఇచ్చిన అంశాల్ని తెలియజేశారు. అదేవిధంగా జూనియర్ న్యాయవాదులు ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు పోవాలని, మహిళ న్యాయవాదులకు ప్రాతినిధ్యం ఎక్కువ ఇస్తున్నారని, అదేవిధంగా మునుపటి కంటే ఇప్పుడు వారు ప్రాక్టీస్ లోకి ఎక్కువ వస్తున్నారన్నారు. తన గత 30 సంవత్సరాల న్యాయవాద వృత్తిలో స్థానిక కందుకూరు, ఒంగోలు కోర్టులలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమం అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయమూర్తులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ జడ్జి డాక్టర్ వి. లీలా శ్యాంసుందరి పాల్గొని తన సందేశాన్ని అందించారు. ఈ వేడుకలకు సింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలోఒంగోలు, కందుకూరు, సింగరాయకొండ బార్ అసోసియేషన్‌లకు చెందిన న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..



# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు నివాళి

**ఒంగోలు, మే 7 (జాతీయ వార్త):** స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీస్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహస్వప్నంగా మారిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామ రాజు పోరాట పటిమను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. బ్రిటిష్ పాలకుల నిరంకుశ విధానాల వల్ల మన్యం ప్రజలు ఎదుర్కొంటున్న దీనస్థితిగతులను గుర్తించి, వారిలో చైతన్యం నింపి విప్లవానికి నాంది పలికిన మహనీయుడు అల్లూరి సీతారామ రాజుని పేర్కొన్నారు. మన్యం ప్రజల హక్కులు, దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పోరాడి, కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతిగా ఆయన నిలిచారన్నారు. ఆయన సాగించిన సాయుధ పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచి ఉంటుందన్నారు. తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమని, ఆయన త్యాగశీలిని, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.





## ఉపాధి హామీ
# పనుల పరిశీలన

**వలేటివారిపాలెం, మే7 (జాతీయ వార్త):** మండలంలో గల రామచంద్రాపురం అంక భూపాలపురంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీవో దయాసాగర్ పరిశీలించారు ఉపాధి హామీ కూలీలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నిర్ణీత సమయానికి వచ్చి పని చేసుకోవాలని, ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు, తాగునీరు అన్ని వసతులు కల్పించాలని ఫీల్డ్ అసిస్టెంట్ పెగడ బుజ్జిను ఆదేశించారు. అనంతరం కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆయన చేతుల మీదుగా అందజేశారు



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546